**ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు: అమరావతి**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సి.బి.ఐ ద్వారా**

**vs**

**టి.గంగి రెడ్డి యర్రా గంగిరెడ్డి**

**16 మార్చి, 2022 న**

**గౌరవనీయులైన శ్రీ జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్**

**క్రిమినల్ పిటిషన్ నెం.788 ఆఫ్ 2022**

**ఉత్తర్వులు**

ఈ క్రిమినల్ పిటిషన్ సెక్షన్ 439(2) సి.ర్.పి.సి.క్రింద ఎ-1కి U/G పోలిసు స్టేషన్, పులివెందుల వై.ఎస్.అర్. కడప జిల్లలొ నున్న క్రైం నెం.84/2019 సి.బి.ఐ. కేసు నెం.RC-04(s)/2020/SCIII/న్యూఢిల్లీ లో మంజూరైన బెయిల్ను రద్దు చేయాలని దాఖలు చేశారు.

2) క్రిమినల్ పిటిషన్ను నిర్ధారించటానికి అవసరమైన వాస్తవాలను క్లుప్తంగా ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు:

(ఎ) మరణించిన శ్రీ వి. ఎస్. వివేకానందరెడ్డి మాజీ M.L.A. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పులివెందుల నియోజకవర్గం; లోకసభ మాజీ సభ్యుడు, A.P. లేజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు; మాజీ వ్యవసాయ మంత్రి మరియు అతను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైన్స్ అండ్ టెక్నాలజి, పర్యావరణం మరియు ఆడవులపై పార్లమెంటరీ కమిటీ సభ్యుడు కూడా 15.03.2019 తెల్లవారుజామున కడప జిల్లా పులివెందుల పట్టణంలోని భకరాపురంలో తన ఇంట్లో కనిపించాడు.

(బి) సెక్షన్ 174 సి. ర్. పి. సి. కింద కేసు స్థానిక పోలీసులు అంతే U/G పోలీస్ స్టేషన్, పులివెందుల క్రైమ్ నెం.84 ఆఫ్ 2019 లో నమోదు చేశారు. తదనతరం, సెక్షన్ 302 r/w సెక్షన్ 120-బి ఐ . పి. సి. నమోదు చేయబడింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (ఎస్ఐటి)ని ఏర్పాటు చేశారు. సీత విచారణ చేపట్టింది. విచారణ సమయం లో, పోలీసులు 28.03.2019 న పేర్కొన్న నేరంలో రెస్పాండెంట్ అయిన A1ని అరెస్ట్ చేశారు మరియు అతన్ని జ్యుడీషియల్ కస్టడీ కి తరలించారు. నిర్ణీత 90 రోజుల వ్యవధిలోగా దర్యాప్తు పూర్తి కానందున, సెక్షన్ 167 (2) (i ) సి. ర్. పి. సి. క్రింద Crl.M.P..2028/2019 లో ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, పులివెందుల, A1కి 27-6-2019 న డీఫాల్ట్ బైయిల్ మంజూరు చేశారు. ఆ అదేశం ప్రకారం ఎ-1 బెయిల్ పై విడుదలయ్యాడు.

(సి) తదనంతరం W.P.No.3144/2019 మరియు W.P.No.1639/2020 లలో ఈ కోర్టు 11.03.2020 తేదీ నాటి ఉత్తర్వు ప్రకారం, పై నేరంలో దర్యాప్తు సి. బి. ఐ. కి

అప్పగించబడింది. దీంతో ఈ కేసులో సి. బి. ఐ విచారణ చేపట్టింది. మృతుడిని హత్యమార్చేందుకు ఏ-1 నుంచి ఏ-4 ముద్దాయిలు మరికొందరు వ్యక్తులతో కలసి కుట్ర పన్నారని, ఆ కుట్ర వెనుక కొందరు పలుకుబడి కలిగిన వ్యక్తులు ఉన్నారని విచారణలో తేలింది. ఏ-1 నుండి ఏ-4 ముద్దాయిలు 14/15.03.2019 మధ్య రాత్రి వారి ముందస్తు ప్రణాళిక ప్రకారం క్రూరమైన రీతిలో మృతుడి హత్యకు పాల్పడ్డారని మరియు ఆ తర్వాత నేరం జరిగిన ప్రదేశం లో నేలపై మరియు బాత్రూమ్ లో రక్తాన్ని కడగడం ద్వారా సాక్ష్యాలు అదృశ్యం చేసి నేరం జరిగిన ప్రదేశం నుండి తప్పించుకున్నారని దర్యాప్తులో వెల్లాడాయింది. మృతుడి వాచ్మెన్ రంగన్న అనే వ్యక్తి పోలీసులకు ఆ రోజు రాత్రి మృతుడితో ఏ-1 తన ఇంట్లో ఉన్నదని, ఏ-2 నుండి ఏ-4 ముద్దాయిలు ఏ-1 ముద్దాయి సహాయంతో ఆ రాత్రి మృతుడి ఇంట్లో కి ప్రవేశించాడని మరియు అతను ఇంట్లో కొన్ని శబ్దాలు విన్నాడని మరియు ఆ తర్వాత అతను ఏ-1 నుండి య ముద్దాయిలు మరణించిన వ్యక్తి ఇంటి నుండి ఆ రాత్రి బయటకు వెళ్ళడం చూశానని మరియు ఏ-1 జరిగిన సంఘటన ఎవరికీ బహిర్గతం చేయవద్దు అని హెచ్చరించాడని వాంగ్మూలం ఇచ్చాడు. ఈ హత్య నేరం లో ఏ-1 నుండి ఏ-4 ముద్దాయిల పాత్ర గురించి మృతుడి ఇంటి నుండి ఇతర సాక్ష్యాధారాలను కూడా సి. బి. ఐ. సేకరించింది. ఇదిలా వుండగా మృతుడి మాజీ డ్రైవర్ గా వున్న ఏ-4, తాను అప్రూవర్ గా మారాలనుకుంటున్నాని ఈ నేరానికి సంబందించిన అన్ని వాస్తవాలను హత్య జరగటానికి పన్నిన కుట్రతో సహ సిబిఐ కి అభియారదించారు. ఆయన అభ్యర్థనను సిబిఐ అంగీకరించింది. దీని ప్రకారం, 306 సి. ర్. పి. సి. కింద ఒక పిటిషన్, ఏ-4 హత్యకు సంబడించిన నేరానికి సంబందించిన వాస్తవాలను బహిర్గతం చేయడానికి ముందుకు వచ్చినందుకు అతనికి క్షమాపణ ఇవ్వాలని సంబదిత కోర్టు ముందు దాఖలు చేయబడింది. ఈ కేసులో చేసిన హత్య నేరానికి సంబడించిన అన్ని వాస్తవాలను బహిర్గతం చేయాలనే షరతులతో ఈ పిటిషన్ ను ఏ-4 కి క్షమాపణ ఇవ్వడానికి అనుమతిస్తూ ఆ పిటిషన్ను అనుమతించింది. రెండు వేర్వేరు క్రిమినల్ పిటీషన్లను ఈ కోర్టులో దాఖలు చేయడం ద్వారా ఏ-1 మరియు ఏ-3 ఈ ఉత్తర్వును సవాలు చేశారు. ఈ కోర్టు సెక్షన్ 482 Cr.P.C.కింద దాఖలైన రెండు పిటీషన్లు Crl.P.Nos.6976 మరియు 6980 ఆఫ్ 2021 16.02.2022 తేదీ కామన్ ఉత్తరువు ద్వారా కొట్టి వేసి నాటి సాదారణ ఉత్తర్వు ప్రకారం, మరియు ఏ-4 కి క్షమాపణ ఇచ్చిన మెజిస్ట్రేట్ యొక్క ఉత్తర్వును దృవీకరించారు. ఆ తర్వాత, అప్రూవర్గా ఏ-4 సత్యతేమెంట్ను ది.21.02,2022 న గౌరవనీయ మెజిస్ట్రేట్ రికార్డు చేశారు.

(డి) ఈ కేసులో మృతుడి హత్యకు పన్నిన కుట్ర వెనుక పలుకుబడిగాలిగిన వ్యక్తులు ఉన్నారని విచారణ లో తేలడంతో మిగతా వ్యక్తుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోడని పేర్కొంది.

కుట్ర పన్నుతున్నారు. అయినప్పటికీ, ఐపిసి సెక్షన్ 302 మరియు 120-బి కింద శిక్షరవమైన నేరాలకు ఏ-1 నుండి ఏ-4 పై పులివెందుల ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేటఎ కోర్టు లో 26.10.2021 న ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు పేర్కొన్నా ఈ కుట్రలో ప్రమేయం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు ఇంకా విచారణ కొనసాగుతోందని పేర్కొంది.

3. పైన పేర్కొన్న వాస్తవిక దృష్టాంతంలో, కేసులో సాక్షుయాలను ఏ-1 ప్రభావితం చేసే అన్ని అవకాశాలు ఉన్నాయని మరియు ఈ కేసులో అనేక మంది సాక్షులను ఏ-1 మరియు ఇతర నిందితుడు డి. శివ శంకర రెడ్డి మరియు వారి సన్నిహితులు ప్రభావితం చేసినట్లు సిబిఐ అనుమాణిస్తోందని ప్రస్తుత పిటీషన్లో పేర్కొంది. ఇంకా ముగ్గురు సాక్షులు (i) శ్రీ గంగాధర రెడ్డి; (ii) శ్రీ జె. శంకరయ్య మరియు (iii) శ్రీ. ఎం.వి. కృష్ణా రెడ్డి మరణించిన వ్యక్తి పి. ఎ. మరియు మొదటి ఇన్ ఫార్మర్ ఇప్పటికీ ఏ-1 మరియు డి, శివశంకర్ రెడ్డి మరియు ఇతర కూతరదారుల ప్రభావం తో వచ్చినట్లు అనుమానిస్తున్నారు. అందువల్ల ఏ-1 మంజూరు చేయబడిన బెయిల్ రద్దు కోసం ప్రస్తుత పిటిషన్ క్రింది కారణాలపై దాఖలు చేయబడింది:

(i) సెక్షన్ 161 Cr.P.C. కింద సాక్షి గంగాధర రెడ్డిని సిబిఐ 02-10-2021 న శ్రీ వై . ఎస్. వివేకానంద రెడ్డి హత్య తర్వాత 2019 లో సంప్రదించి, హత్యకు బాధ్యత వహించాల్సిందిగా అభ్యర్థించి, అతనికి రూ.10 కోట్లు ఇస్తానన్నాడు. గంగాధర్ రెడ్డి 25-11-2021 న మెజిస్ట్రేట్ ఎదుట తన వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు సిబిఐ డ్రాయపటు అధికారికి లిఖితపూర్వకంగా సముఖత వ్యక్తం చేశారు, తదనుగుణంగా సిబిఐ ఆ మేరకు కడప చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కు దరఖాస్తు చేయగా సెక్షన్ 164 Cr.P.C. కింద సాక్షి గంగాధర రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేయడానికి ది.27-11-2021 ఉత్తర్వులు ప్రకారం జమ్మలమడుగు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నామినేట్ చేసింది. కానీ ఆ గంగాధర రెడ్డి 29.11.2021 న్ ఏ మీడియా ఎదుట తను సిబిఐ మెజిస్ట్రేట్ ఎదుట స్టేట్మెంట్ ఇమ్మని ప్రభావితం చేస్తుందని మరియు అతను ఆ మేరకు అనంతపురం పోలీసు సూపరింటెండెంట్ కి ఒక విజనాపన పత్రాన్ని కూడా ఇచ్చాడని మరియు శ్రీ జగదీశ్వర్ రెడ్డి అనే మరో సాక్షి కూడా శ్రీ వి. ఎన్. కె. చైతన్య, డిఎస్పి ఎంక్వరి నిర్వహించే నెపంతో పిలిపించి వేదిస్తున్నాడాని 04-12-2021 తేదీన దర్యాప్తు అధికారికి పిర్యాదు సమర్పించాడని చెప్పారు.

(ii) అదే విధంగా, సెక్షన్ 161 Cr.P.C.కింద వాంగ్మూలం నమోదు చేయబడిన మరొక సాక్షి శ్రీ జె. శంకరయ్య, మెజిస్ట్రేట్ ముందు తన వాంగ్మూలాన్ని నమోదు చేయడానికి సముఖత వ్యక్తం చేశారు మరియు తదనుగుణంగా, మెజిస్ట్రేట్ ముందు ఆ మేరకు దరఖాస్తు దాఖలు చేసినప్పుడు, అతను తరువాత వాంగ్మూలం ఇవ్వడానికి ముందుకు రాలేదు మరియు

అతను మెజిస్ట్రేట్ ముందు హాజరు కావడానికి నిరాకరించాడు మరియు అతను తిరస్కరించిన ఒక వారం తర్వాత అతని సస్పెన్షన్ 06.10.2021 న ఉపహరించబడింది మరియు అతను తిరిగి సర్వీసులోకి తీసుకోబడ్డాడు.

(iii) శ్రీ M.V.కృష్ణా రెడ్డి మరణించిన వ్యక్తి P.A.మరణించిన వ్యక్తి మరణానికి సంబంధించి స్థానిక పోలీసులకు మొదట సమాచారం అందించిన వ్యక్తి. దీని ప్రకారం, అతని వాంగ్మూలం సెక్షన్ 161 Cr.P.C. కింద నమోదు చేయబడింది. తప్పుడు వాంగ్మూలం ఇవ్వమని సిబిఐ కి చెందిన శ్రీ రంసింఘ్ అనే దర్యాప్తు అధికారి తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తూ 13.12.2021 న కడప పోలీసు సూపరింటెండెంట్ అతను రెప్రెజెంటేషన్ సమర్పించారు.

(iv) వాచ్మాన్ రంగన్న వాంగ్మూలం లో నిండుతులు ఇప్పటికే నేరం జరిగిన ప్రదేశంలో సాక్ష్యాలు మయా చేశారని మరియు ఏ-4 అప్రూవర్ గా మెజిస్ట్రేట్ కి ఇచ్చిన స్టేట్ మెంట్ ప్రకారం పులివెందులలో ప్రభావితమైన వ్యక్తులైన ఏ-1 సహచరులు తనను చంపుతామని బెదిరించారు అని సిబిఐ వాదన.

4. కాబట్టి పైన చెప్పిన వాస్తవాలు సాక్షులు నిండుతులచే ప్రభావితమవుతున్నారని మరియు నిండుతుల ఇతర సహచరులు విచారణలో జోక్యం చేసుకోవడం మరియు ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారని కావున నిండుతులు మరియు వారి సహచరులు దర్యాప్తు ప్రక్రియను అడ్డుకుంటారు అని కూడా సిబిఐ వాదన.

5. కాబట్టి, ఈ క్రిమినల్ పిటిషన్ ను దాఖలు చేసిన సిబిఐ యొక్క అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రామ్ సింగ్, SC-iii,న్యూ ఢిల్లీ, ఏ-1 కి మంజూరు చేసిన డీఫాల్ట్ బెయిల్ ను రద్దు చేయాలని సిబిఐ తరపున ప్రార్థించారు.

6. సిబిఐ దాఖలు చేసిన క్రిమినల్ పిటిషన్ లో పేర్కొన్న ఆరోపణలను వ్యతిరేకిస్తూ ప్రతివాది-నిందిత నెం.1 కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. కౌంటర్ అఫిడవిట్ లో అన్ని ఆరోపణలను పారవైజ్ గా వ్యతిరేకించారు. ఏ-1 కి మంజూరు మంజూరు చేయబడిన బెయిల్ రద్దు చేయాలని ఇప్పటికీ iv వ అధనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, కడప, Crl.M.N.791 ఆఫ్ 2021 లో అదే కారణాలపై దాఖలు చేయబడింది మరియు ఆ పిటిషన్ 30.11.2021 తేదీ ఆర్డర్ ప్రకారం కొట్టివేయబడింది. ఉత్తర్వును సవాల్ చేయలేదు కావున అది ఫైనల్ అయింది. అందువల్ల, అదే కారణాలపై బెయిల్ రద్దు కోసం ఈ కోర్టు లో మళ్ళీ దాఖలు చేసిన ప్రస్తుత క్రిమినల్ పిటిషన్ చెల్లదు. బెయిల్ తిరస్కరణ వలె కాకుండా, బెయిల్ ను రద్దు చేయడం అనేది ఒక కఠినమైన ఆదేశమని, ఇది ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని, అందువల్ల అస్పష్టమైన ఆరోపణలపై తేలికగా

తీసుకోకూడదని సెక్షన్ 167 Cr.P.C. ప్రవీజో ప్రాకారం నిండుతులను విడుదల చేయటానికి సమయం ముగియడం లేదా చార్జి షీట్ దాఖలు చేయడం తో సంబంధం లేదు. అందువల్ల క్రిమినల్ పిటిషన్ ను కొట్టివేయాలని కోరారు.

7. పీటీషనరు తరపు గౌరవ న్యాయవాది శ్రీ ఎ. చెన్న కేశవులు, సిబిఐ తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలను ప్రతివాది-నిందిత నియో.1 తరపు న్యాయవాది శ్రీ. బి. ఆదినారాయణరావు వాదనలను సుధీర్గం గా విన్నారు.

8. 14/15.03.2019 మద్య రాత్రి మరణించిన వారి ఇంట్లోనే, ముందస్తు వ్యూహం ప్రకారం మృతుడి హత్య చాలా పధకం ప్రకారం జరిగిందని సిబిఐ తరపు గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎ. చెన్న కేశవులు సమరిపించారు మరియు నిందితులు జరిగిన ప్రదేశం లో నేలను శుభ్రపరచడం మరియు రక్తాన్ని కడగడం సాక్ష్యాధారాలను మయా చేశారు. స్థానిక పోలీసులు మరియు S.I.T.కేసు దర్యాప్తునకు ఏర్పాటైనా మృతుడి హత్యకు పన్నిన కుట్రను పసిగట్టలేకపోయామని, ఈ నేపద్యములో ఈ కోర్టు ఆదేశాల మేరకు దారిపటును సిబిఐకి అప్పగించారని, సిబిఐ దర్యాప్తును చేపట్టిందన్నారు. ఈ కేసు మరియు దర్యాప్తులో మృతుడి హత్యకు పాల్పడడం వెనుక పెద్ద కుట్ర ఉందని మరియు మృతుడి హత్యకు కుట్ర పన్నడంలో కొంతమంది పలుబడి గల వ్యక్తులు ప్రమేయం ఉన్నారని తేలింది. అందువల్ల, ఈ కుట్ర వెనక ఉన్న అసలైన నిండుతులను మృతుడి యొక్క ఆ హత్య కు బాధ్యులు మరియు వారు ఏ-1 మరియు ఇతర నిండుతులకు సన్నిహితులు కావడం వల్ల వారు ఏ-1 ప్రోద్బలంతో తద్వారా వారందరూ ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందువల్ల వారు విచారణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తున్నారు. నిండుతులు నేరం జరిగిన ప్రదేశంలో సాక్ష్యాధారాలు మాయమయ్యారని, మృతుడి హత్యకు పాల్పడిన తేదీ రాత్రి ఏ-1 తనను ఆ విషయం బయటపెట్టకుండా బెదిరించినట్లు వాచ్ మెన్ రంగన్న వాంగ్మూలం ద్వారా నిరూపణ అయ్యింది. మెజిస్ట్రేట్ ముందు వాఙ్మలం, ఏ-1 అనుచరులు తనని చంపుతామని బయపెడుతున్నారని నిరూపణ అయ్యింది. సెక్షన్ 164 కింద వాంగ్మూలాలు ఇవ్వడానికి లిఖితపూర్వకంగా అంగీకరించిన ఇద్దరు సాక్షులు కూడా మెజిస్ట్రేట్ ముందు స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి హాజరు కాలేదు, ఈ కేసులో సరైన దర్యాప్తును సులభతరం చేయడానికి దర్యాప్తు అధికారికి సహకరించకుండా నిందితులు సాక్షులను మేనేజ్ చేస్తున్నారని మరియు ప్రభావితం చేస్తున్నారని ఇది నిర్ధారిస్తుంది. ఒక సాక్షి కూడా మెజిస్ట్రేట్ ముందు ప్రైవేట్ ఫిర్యాదు ఒక సిబిఐ అధికారి మీద దాఖలు చేసి, దానిని సెక్షన్ 156(3) Cr.P.C. పోలీసులకి ఫార్వర్డ్ చేయించారని అతను వాదించాడు. తప్పుడు సాక్ష్యాలు చూపుతామని బెదిరస్తున్నారనే కారణంతో సిబిఐ అధికారుల్లో ఒకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని పోలీసులకు సూచించింది. సిబిఐ

అధికారి సెక్షన్ 482 Cr.P.C.కింద పిటిషన్ దాఖలు చేయడం ద్వారా ఈ కోర్టును ఆశ్రయించినప్పుడు. డిల్లీ పోలీసు ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కింద పోలీసు అధికారులకు ఉన్న రక్షణ దృష్ట్యా ఈ కోర్టు తదుపరి విచారంపై స్టే విధించింది. అందువల్ల, నిందుతులు మరియు వారి సహచరులు దర్యాప్తు ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారని మరియు ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను ఏ-1 కి మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేయమని ప్రార్థించారు.

9. దీనికి విరుద్దంగా, ప్రతివాది నిందిత నెం.1 తరపున హాజరైన గౌరవ న్యాయవాది శ్రీ బి. ఆదినారాయణ రావు, ఏ-1 కి మంజూరు చేయబడిన బెయిల్ రద్దు చేయడానికి ఏ-1 ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేయడానికి మరియు అతనికి బెయిల్ మంజూరు చేయడం ద్వారా ఆటానికీచయిన స్వేచ్చను దుర్వినియోగం చేయడానికి ఏదైన ప్రయత్నం చేశారని ప్రాసిక్యూషన్ నిరూపించాలన్నారు. సిబిఐ దాఖలు చేసిన క్రిమినల్ పీటీషన్లో ఎ-1 ఏ సాక్షిని ప్రభావితం చేశాడని లేదా ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేసినట్లు ఎక్కడా పేర్కొనలేదని ఆయన సమర్పించారు. అప్రూవర్గా ఉన్న ఏ-4 వాంగ్మూలంలో ఈ కేసులో నిందితులు కాకుండా వేరే కొందరు తనను చంపుతామని బెదిరించారని మాత్రమే చెప్పారని, ఏ-4 తన మెజిస్ట్రేట్ కి ఇచ్చిన వాంగ్మూలలో ఏ-1 తనను చంపేస్తానని బెదిరించాడని చెప్పలేదు. 2019 సంవత్సరంలో బెయిల్ పై విడుదలైన తర్వాత ఏ-1 సంప్రదించినప్పుడు కేసు ముగిసిన తర్వాత తనకు డబ్బు చెల్లిస్తానని ఏ-1 తెలియజేసినట్లు మాత్రమే ఏ-4 యొక్క స్టేట్ మెంట్ చూపుతుందని అతను సమర్పించారు. 2019 లో జరిగిన ఘటనకు సమబండించిన ప్రకటన తప్ప, ఏ-4 వాంగ్మూలంలో ఏ-4 ను చంపేస్తానని బెదిరించినట్లుగానీ, తనను మేనేజ్ చేస్తుదానిగాని, దర్యాప్తుకు సహకహరించవద్దని ఒత్తిడి చేస్తున్నాడానిగాని సూచించడానికి ఏమి లేదని ఆయన సమర్పించారు. కాబట్టి ఏ-1 తనకు బెయిల్ మంజూరు చేసిన స్వేచ్చను దుర్వినియోగం చేసి. ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నాడని నిరూపించడానికి ఈ కోర్టు ముందు ఎటువంటి మెటీరియల్ లేదని అతను సమర్పించారు. కాబట్టి ఆస్పష్టమైన ఆరోపణలపై ఏ-1 కి మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేయకూడదని అతను సమర్పించారూ. కడప జిల్లా అధనపు జిల్లా, సెషన్స్ జాదజీ ఇప్పటికే కొట్టిపేశారని, సిబిఐ దానిని సవాలు చేయలేదని ఆర్డర్ ఫైనల్ అయిందని కాబట్టి ఈ కోర్టు ముందు అదే ఆరోపనలపై బెయిల్ రద్దు కోసం పిటిషన్ చెల్లదని మరియు ప్రస్తుత క్రిమినల్ పిటిషన్ కొట్టిపేయాలని వాదించారు. బెయిలు ను రద్దు చేయాలనే ఉత్తర్వు కఠినమైన ఆదేశమని, ఒకసారి బెయిల్ మంజూరు కాగానే, బెయిల్ దుర్వినియోగానికి సంబందించి చట్టపరమైన సాక్ష్యాధారాలతో ప్రాసిక్యూషన్ కు బలమైన ఆధారాలు ఉంటే తప్ప, ఆ ఉత్తర్వులపై కోర్టులు తేలికగా జోక్యం చేసుకోబోవని ఆయన సమర్పించారు. బెయిల్ మంజూరు చేయటం వల్ల ఏ-1 దర్యాప్తు ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారని మరియు ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేయటానికి ప్రయత్నం

చేస్తున్నారని నిరూపించడానికి రికార్డు లో ఎటువంటి చట్టపరమైన ఆధారాలు లేవని ఆయన వాదన. అందువల్ల, క్రిమినల్ పిటిషన్ ను కొట్టివేయాలని ఆయన ప్రార్థించాడు.

10. రికార్డు ను పరిశీలించాను.

11. ది.27.06.2019 న పులివెందుల ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఏ-1 కి మంజూరు చేయబడిన డీఫాల్ట్ బెయిల్ రద్దు చెయ్యాలా అనే విషయం గురించి చెప్పే ముందు బెయిల్ రద్దు చేయడానికి అపెక్స్ కోర్ట్ పేర్కొన్న ప్రధాన సూత్రాలను పరిగాణనలోనికి తీసుకోవడం సముచితం. గౌరవ సుప్రీం కోర్టు అబ్దుల్ బాసిత్ @ రాజు వర్సెస్ మహమ్మద్ అబ్దుల్ కదిర్ చౌదరి లో ఈ క్రింద విధముగా చెప్పారు. అధ్యాయం XXXIII కింద, సెక్షన్ 439 (1) హై కోర్టుకు ఎవరైనా నిండుతులను బెయిల్ పై విడుదల చేసేలా నిర్దేశించడానికి ఇస్తుంది. సెక్షన్ 439(2) హై కోర్టుకు విడుదల చేసిన వ్యక్తికి బెయిల్ రద్దు చేసి మరలా అరెస్ట్ చేసే అధికారం ఇస్తుంది. కోడ్ లోని XXXIII అధ్యయనం కింద బెయిల్ను అరెస్ట్ చేసే కష్టడీకి అప్పగించాలి అంతే నిందుతుడికి మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేసే అధికారం, సాధారణంగా బెయిల్ రద్దు చేయడానికి గల కారణాలు, విస్తృతంగా,

(i) నిండుతుడు తన స్వేచ్చను దుర్వినియోగం చేసుకొని ఇలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడడం.

(ii) దర్యాప్తులో జోక్యం చేసుకుంటుంది,

(iii) సాక్ష్యం లేదా సాక్షులను తారుమారు చేయడానికి ప్రయత్నించడం,

(iv) సాక్షులను బెదిరంచడం లేదా సాఫీగా విచారణకు ఆటంకం కలిగించే ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొనడం, (v) అతను వేరే దేశానికి పారిపోయే అవకాశం ఉండటం.

(vi) దర్యాప్తు సంస్థకు అందుబాటులో లేకుండా ఉండటం.

(vii) తన హామీదారుడికి లేకుండా తాను ఉండటానికి ప్రయత్నించడం, మొదలైనవి. ఈ ఆధారాలు దృష్టాంతమైనవి మరియు సమగ్రమైనవి కావు."

12. ఈ విధంగా, ఒక నిర్దిష్ట కేసులో నిందితుడికి మంజూరు చేయబడిన బెయిల్ ను రద్దు చేయడానికి పరిగణించవలసిన ఏడు కారణాలు (2015) 1 SCC (Cri) 257 లో చెప్పబడ్డాయి.

13. ఒకసారి బెయిల్ మంజూరు చేసిన తర్వాత, బెయిలపై ఉన్న నిందితుడు బెయిల్ లో రాయితి ని దుర్వినియోగం చేశాడా లేదా అని చూపించే పరిస్థితులు ఏమైన ఉన్నాయా అనే విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా యాంత్రిక పద్ధతిలో దానిని రద్దు చేయరాదని స్థిరపడిన న్యాయసూత్రం.

14. కాబట్టి, అపెక్స్ కోర్ట్ పేర్కొన్న న్యాయ సూత్రాలను దృష్టిలో ఉంచుకుని, ఏ-1 కి మంజూరు చేసిన బెయిల్ రద్దు కోసం దాఖలు చేసిన ప్రస్తుత క్రిమినల్ పిటిషన్ ను పరిగణనలోకి తీసుకోవాలి.

15. ఏ-1 బెయిల్ ను రద్దు చేయమని ప్రాసిక్యూషన్ చేసిన ప్రార్థనను పరిశీలిస్తున్నప్పుడు, అతను బెయిలపై విడుదలైన తర్వాత, అతను సాక్షులను బెదిరించడం మరియు జోక్యం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడ్డాడా లేదా అని కోర్టు చూడవలసి ఉంటుంది. మునుపటి సంఘటనలు అంటే అతని అరెస్ట్ కు ముందు జరిగిన సంఘటనలు ప్రస్తుత క్రిమినల్ పిటిషన్ ను పరిగణనలోకి తీసుకోవాలి.

16. ఇప్పటికే పేర్కొన్నట్లుగా, ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన క్రిమినల్ పీటీషన్లోని విషయాల ప్రకారం సిబిఐ ఏ-1 బెయిల్ ను మూడు కారణాలతో ఖచ్చితంగా రద్దు చేయాలని కోరింది, అని (i) సాక్షి గంగాధర్ రెడ్డి సెక్షన్ 161 Cr.P.C.కింద అతని స్టేట్మెంట్ ను 02-10-2021 న పోలీసులు రికార్డు చేసే సమయంలో ప్రస్తుత జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ది. శివశంకర్ రెడ్డి అనే ఒక నిందితుడు 2019 ఆగస్టు లో తనను సంప్రదించి, మరణించిన శ్రీ వై .ఎస్.వివేకానంద రెడ్డి హత్యకు తనపై బాధ్యత వహించాల్సిందిగా అభ్యర్థించాడు, ఆ బాధ్యతను స్వీకరించడానికి అనటానికి రూ.10 కోట్లు ఇస్తానన్నాడు మరియు మెజిస్ట్రేట్ ముందు చెప్పిన వాంగ్మూలాన్ని రికార్డు చేయడానికి సిబిఐ దర్యాప్తు అధికారికి లిఖితపూర్వకంగా సాక్షి సుముఖత వ్యక్తం చేశారు మరియు తదనుగుణంగా సిబిఐ ఒక దరఖాస్తును దాఖలు చేసింది. ఆ మేరకు సెక్షన్ 164 Cr.P.C. కింద పేర్కొన్న సాక్షి గంగాధర రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు జమ్మలమడుగు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ను కడపలోని చేఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ 27-11-2021 ఉత్తర్వు ప్రకారం చేశారు. అయితే ఆ గంగాధర రెడ్డి 29.11.2021 న మీడియా ముందు వాంగ్మూలం ఇచ్చాడు. ఆ వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ముందు ఇవ్వడానికి తనను సిబిఐ ప్రభావితం చేస్తుందని మరియు ఆ మేరకు పోలీసు సూపరింటెండెంట్ కి అనంతపురం కి కూడా ఫిర్యాదు ఇచ్చాను. శ్రీ జగదీశ్వర రెడ్డి అనే మరో సాక్షి కూడా 04.12.2021 తెదేన సిబిఐ దర్యాప్తు అధికారి శ్రీ వి. ఎన్. కె. చైతన్య, డిప్యూటీ డి.ఎస్.పి.ద్వారా ఫోన్ చేసి వేధిస్తున్నారని పేర్కొంటూ సేవేధికా సమర్పించారు. (ii) మరో సాక్షి శ్రీ జ్. శంకరయ్య మెజిస్ట్రేట్ ముందు తన స్టేట్మెంట్ ను రికార్డు చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు. తదనుగుణంగా, మెజిస్ట్రేట్ ముందు ఆ మేరకు ఒక దరఖాస్తు దాఖలు చేయగా, అతను తరువాత వాంగ్మూలం ఇవ్వడానికి ముందుకు రాలేదు మరియు మెజిస్ట్రేట్ ముందు హాజరు కావడానికి నిరాకరించాడు మరియు అంటాను రీరస్కరించిన వారం తర్వాత 06.10.2021 న అతని సస్పెన్షన్ రద్దు చేయబడింది మరియు అతన్ని తిరిగి సేవలోకి నియమించారు. (iii) శ్రీ M.V.కృష్ణ రెడ్డి, P.A.మరణించిన వ్యక్తి, మరణించిన వ్యక్తి మరణానికి సంబంధించి స్థానిక పోలీసులకు మొదట సమాచారం అందించిన వ్యక్తి. అతని వాంగ్మూలం సెక్షన్ 161 Cr.P.C. కింద రికార్డు చేయబడింది.

తప్పుడు వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా సిబిఐకి చెందిన శ్రీ రంసింఘ్  అనే దర్యాప్తు అధికారి తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తూ 13.12.2021 న కడప పోలీసు సుపెరింటెండెంటుకు రెప్రెజెంటేషన్ సమర్పించారు.

17. కాబట్టి, పైన పేర్కొన్న వాస్తవాల ఆధారంగా, ఏ-1 ఇతర నిందితులు మరియు వారి సహచరులు సాక్షులను ప్రభావితం చేయడం మరియు మేనేజ్ చేస్తూ సాఫీగా దర్యాప్తు జరగటానికి ఆటంకిస్తురాని సిబిఐ అనుమాణిస్తున్నట్లు క్రిమినల్ పిటిషన్ లో పేర్కొనబడింది.

18. పైన పేర్కొన్న మూడు కారణాలే కాకుండా, విచారణ సమయంలో, సిబిఐ తరపు గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేసిన సమర్పణ ప్రాకారం, ఏ-1 బెయిల్ ను రద్దు చేయడానికి మరో మూడు కారణాలు లేవనెత్తబడ్డాయి. అవి (i) రంగన్న అనే వాచ్మాన్ వాంగ్మూలం ప్రకారం, నిందితులు నేరం జరిగిన ప్రదేశంలో నేలపై రక్తాన్ని అంతే మరణించిన వారి బెడ్రూం మరియు బాత్రూమ్ ను కడగటం ద్వారా నేరం జరిగిన ప్రదేశంలో సాక్ష్యం అదృశ్యం అయిందని చూపిస్తుంది. 14/15-03-2019 మధ్య రాత్రి నిందితులు మృతుడి ఇంటి నుండి బయటకు వెళుతుండగా, సంఘటనను ఎవరికైె చెప్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఏ-1 బెదిరించిన్నట్లు ఇలా ఏ-1 సాక్షులను బెదిరిస్తున్నట్లు చూపిస్తుంది. (ii) ఏ-1 నుండి ఏ-3 తో పాటు మృతుడి హత్యకు పాల్పడిన నిందితులలో ఒకరైన ఏ-4, కోర్టు మంజూరు Cr.P.C. Sec.306(4)(a) క్రింద 21-02-2022 న ఇచ్చిన క్షమాపణ ఉత్తర్వులు ప్రకారం అప్రూవర్ గా మారారు మరియు అతను కోర్టు ముందు వాంగ్మూలం ఇచ్చాడు, మరియు మెజిస్ట్రేట్ ముందు నిందితులపై ఎలాంటి వాంగ్మూలం ఇవ్వకుండా తనను ప్రభావితం చేసేందుకు నిందితుడి సహచరులు పదే పదే సంప్రదిస్తున్నారనీ, ఈ రోజు కూడా తనను చంపేస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నట్లు వాంగ్మూలంలో పేర్కొన్నాడు. ఇటీవలి ఇచ్చిన ఏ-4 స్టేట్మెంట్ అప్రూవర్ గా మారిన ఏ-4 ని బెదిరిస్తున్నారని మరియు తద్వారా ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారని చూపిస్తుంది; మరియు (iii) తప్పుడు వాంగ్మూలం ఇమ్మని బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ, సిబిఐ అధికారిపై సాక్షులలో ఒకరు కోర్టు లో ప్రైవేటే ఫిర్యాదు దాఖలు చేశారు అది కేసును నమోదు చేసి దర్యాప్తు చేయడానికి పోలీసులకు పంపబడింది.

19. కాబట్టి, ఖచ్చితంగా, ఆరు కారణాలపై అంటే క్రిమినల్ పిటీషన్లో పేర్కొన్న మూడు కారణాలు మరియు క్రిమినల్ పిటిషన్ విచారణ సమయంలో ఇప్పుడు కోరబడిన ఇతర మూడు కారణాలపై, ప్రాసిక్యూషన్ ఏ-1 కి మంజూరు చేసిన బెయిల్ రద్దు చేయాలని కోరింది.

20. అబ్దుల్ బాసిత్ @ రాజు v. మహమ్మద్ అబ్దుల్ కదిర్ చౌదరి లో అపెక్స్ కోర్ట్ లెక్కించిన ఏడు కారణాలలో నెం.1, 5, 6 మరియు 7 లు ఈ సందర్భంలో సంబంధితమైనవి కావు, మరియు కేసు యొక్క ప్రస్తుత వాస్తవాలకు అవి వర్తించావు. ఏ-1 తన స్వేచ్చను దుర్వినియోగం చేయడం ద్వారా

ఇలాండి నేర కార్యకలాపాలకు పాల్పడ్డాడాని ప్రాసిక్యూషన్ కేసు కాదు. ఏ-1 వేరే దేశానికి పారిపోయే అవకాశం ఉందని ప్రాసిక్యూషన్ కేసు కాదు. కాబట్టి, గ్రౌండ్ నెం.1 మరియు 5 కేసు వాస్తవాలకు వర్తించవు. ఏ-1 అండర్ గ్రౌండ్ కి వెళ్ళడానికి లేదా ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీకి అందుబాటులో లేకుండా చేయడానికి అదైనా ప్రయత్నం చేయడం వారి కేసు కాదు. కాబట్టి, గ్రౌండ్ నెం.6 కేసు వాస్తవాలకు కూడా వర్తించదు. అదేవిధంగా, ఏ-1 తన ష్యూరిటీకి తాను అందుబాటులో ఉండకుండా ఉంటానికి ఏదైన ప్రయత్నం చేస్తున్నాడని ప్రాసిక్యూషన్ కేసు కాదు. పర్యవసానంగా, కేసు వాస్తవాలకు గ్రౌండ్ నెం.7 కూడా వర్తించదు. కాబట్టి గ్రౌండ్ నెం.2 విచారణలో జోక్యం చేసుకోవడానికి సంబండించినది. గ్రౌండ్ నెం.3 సాక్ష్యం లేదా సాక్షులను తారుమారు చేసే ప్రయత్నానికి సంబందించినది మరియు గ్రౌండ్ నెం.4 సాక్షులను బెదిరించడం లేదా సాఫీగా విచారణ జరగటానికి ఆటంకం కలిగించే ఇలాంటి కార్యకలాపాలకు సంబందిచినది.

21. ఏ-1 దర్యాప్తు ప్రక్రియలో జోక్యం చేసుకుంటూ, ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేయడానికి ప్రయత్నిస్తున్నారని మరియు పైన పేర్కొన్న గ్రౌండ్ నెం.2 నుండి 4 వరకు సాక్షులను బెదిరస్తున్నారని సిబిఐ తరపున గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించినప్పటికి, ఏ-1 కి మంజూరైన బెయిల్ ను రద్దు చేయండి, ఏ-1 దర్యాప్తులో జోక్యం చేసుకుంటోందని చూపించడానికి ఈ కోర్టు ముందు ఏదైన ప్రామాణికమైన మెటీరియల్ ను సమర్పించి వాదనను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని అనటానికి ఈ కోర్టుకి ఖచ్చితంగా ఎటువంటి సందేహం లేదు.

22. ఈ క్రిమినల్ పిటిషన్ కు మద్దతుగా దాఖలు చేసిన మొత్తం అఫిడవిట్ లో ఏ-1 సాక్షులను బెదిరించాడాని లేదా ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేశాడని లేదా దర్యాప్తులో జోక్యం చేసుకున్నాడాని ప్రత్యేకంగా ఎక్కడ పేర్కొనబడలేదు. అఫ్ఫిడవితలోని పేరా.22 లో పేర్కొన్నదంతా ఏ-1 మెటీరియల్ సాక్షులను ప్రభావితం చేయవచ్చని ఈ కేసులో పలువురు సాక్షులను ఏ-1 ఆదేశానుసారం ప్రభావితం చేస్తున్నట్లు ఇప్పటికే అనుమానం ఉందని, ఇప్పటికే కొంతమంది సాక్షులు ఏ-1 మరియు ఇతర నిందితులు ప్రభావానికి లోనేయరాని అనుమాణిస్తున్నట్లు మాత్రమే పేర్కొంది. శివశంకర్ రెడ్డి మరియు ఇతర కూతరదారులు. అందువల్ల, సాక్షులు ప్రభావితమవుతున్నారని మరియు ఏ-1 సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని మరియు ఇప్పటికే కొంతమంది సాక్షులు నిందితుల ప్రభావానికి లోనయ్యారని వారు అనుమణిస్తున్నారని వారు అనుమానిస్తున్నారు తప్ప, అది ప్రత్యేకంగా కాదు. బెయిల్ పై విడుదలైన తర్వాత ఏ-1 సాక్షులలో ఎవరినైనా ప్రభావితం చేశాడని లేదా సాక్షులను బెదిరించాడని క్రిమినల్ పీటీషన్ లో ఎక్కడ పేర్కొనలేదు. అఫిడవిట్ లోని పేరా-22 లో పేర్కొన్న అభ్యర్ధనలు అవి వారి అనుమానం మాత్రమే అని చూపిస్తుంది. కేవలం అనుమానంతో బెయిల్ను రద్దు చేయడం సాధ్యం కాదు.

23. Cr.P.C.లోని సెక్షన్ 306(4)(a) కింద ఇటీవల 21.02.2022న గౌరవ మేజిస్ట్రేట్ ముందు ఇచ్చిన నిందితుడి అంటే అప్రూవర్ గా మారిన A-4 వాంగ్మూలం చూస్తే A-1 తనను చంపేస్తానని బెదిరించాడని లేదా అతను తనను ప్రభవితం చేశాడని మొత్తం ప్రకటనలో ఎక్కడా పేర్కొనలేదు. A-1 27.06.2019న్ బెయిల్ పై విడుదలైన తర్వాత, A-4 అతనిని కలిశారని మరియు కేసు C.B.I కి అప్పగించబడినందున అతని భవిష్యత్తు గురించి అడిగి తెలుసుకున్నారని మరియు A-1 అతనికి కేసు ఖరారు అయ్యాక డబ్బు ఇస్తానని హామీ ఇచ్చారని మాత్రమే పేర్కొన్న ప్రకటనను చదివితే తెలుస్తుంది. A-1, A-4ని బెదిరించినట్లు లేదా నేరానికి సంబంధించిన ఎటువంటి వాస్తవాలను పోలీసులు లేద కోర్టు ముందు బహిర్గతం చేయకుండా అతనిని ప్రభావితం చేయడానికి ఏదైనా ప్రయత్నం చేసినట్లు మొత్తం ప్రకటనలోని విషయాల నుండి సూచించడానికి ఏమీ లేదు. ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితర పేర్లతో కొందరు తనను సంప్రదించారని, కేసు విషయమై తనతో చర్చించారని, అయితే A-1 తో తన వద్దకు వచ్చి చర్చించినట్లు ఎక్కడా చెప్పలేదన్నారు. అయినప్పటికి, తనను చంపుతామని బెదిరిస్తున్నారని స్టేట్మెంట్ ఇచ్చిన తేది నాటికి కూడా, తనను ఎవరూ చంపుతామని బెదిరిస్తున్నారో తాను ప్రత్యేకంగా చెప్పలేదని స్టేట్మెంట్ చివరలో పేర్కొన్నాడు. ఇది అస్పష్టమైన ప్రకటనగా కనిపిస్తుంది. A-1 తనను చంపుతానని బెదిరిస్తున్నాడని అతను ప్రత్యేకంగా చెప్పలేదు. కాబట్టి, A-1 తనను ప్రభావితం చేస్తున్నాడని లేదా ఏదైనా భయంకరమైన పరిణామాలతో బెదిరిస్తున్నాడని మరియు తద్వారా సాక్షుల సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నాడని అతను ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా చెప్పలేము.

24. సెక్షన్ 164 Cr.P.C. కింద తమ వాంగ్మూలాలను రికార్డ్ చేయడానికి మొదట్లో సాక్షులు కొందరు సుముఖత వ్యక్తం చేసి మేజిస్ట్రేట్ ముందు, ఆ తరువాత వారు మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలాలు ఇవ్వడానికి నిరాకరించారని మరియు పేర్కొన్న సాక్షులలో ఒకరు మీడియా ముందు పోలీసులు స్వయంగా తప్పుడు వాంగ్మూలాలు ఇవ్వమని బెదిరిస్తున్నారని చెప్పటం, వారు మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇవ్వడానికి A-1 వల్ల తమ సుముఖత నుండి వెనక్కి తగ్గారని చెప్పడానికి కారణం కాదు. సెక్షన్ 164 Cr.P.C. కింద మేజిస్ట్రేట్ ముందు స్టేట్మెంట్ ఇవ్వడానికి వారు నిరాకరించినట్లు ప్రాథమికంగా చూపడానికి కూడా ఎటువంటి మెటీరియల్ కోర్టు ముందు సమర్పించలేదు. అందువల్ల, A-1 ప్రోద్బలంతో వారు ప్రకటనలు ఇవ్వడానికి నిరాకరించినట్లు రికార్డులో ఏమీ లేదు. కాబట్టి, ఈ విషయంలో A-1కి ఏమీ ఆపాదించబడదు. దర్యాప్తు అధికారి తప్పుడు వాంగ్మూలాలు ఇమ్మని బెదిరిస్తున్నారంటూ కొందరు సాక్షులు కడప పోలీసు సూపరింటెండెంటుకు, సీ.బి.ఐ. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రాసిక్యూషన్ కు ఇవి ఉపయోగపడవు. A-1 ప్రోద్బలంతోనే సాక్షులు ఫిర్యాదులను ఇచ్చారని రికార్డులో సూచించడానికి లేదా చూపించడానికి ఏమీ లేదు. అదేవిధంగా, వాంగ్మూలాలు ఇవ్వమని బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ

సి.బి.ఐ. దర్యాప్తు అధికారిపై సాక్షులలో ఒకరు కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేసి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడానికి పోలీసులకు పంపించారు. ఆ ఫిర్యాదు A-1 ప్రోద్బలం వల్లే దాఖలు చేయబడిందని నిర్ధారించడానికి రికార్డులో ఏమీలేదు. మృతుడి ఇంట్లో వాచ్మెన్ గా ఉన్న రంగన్న అనే సాక్షి వాంగ్మూలం ప్రకారం, A-1 చెప్పిన సంఘటనను ఎక్కడ బయటకు చెప్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని A-1 అరెస్టు ముందు బెదిరించినట్లు తెలుస్తుంది. బెయిల్ పై విడుదలైన తర్వాత A-1 సాక్షికి బెదిరింపు ఇవ్వలేదు, అతను తన స్వేచ్ఛను దుర్వినియోగం చేశాడని మరియు తద్వారా సాక్షిని బెదిరించాడని పేర్కొంది. పైన పేర్కొన్నట్లుగా బెయిల్ పై విడుదలైన తర్వాత A-1 ప్రవర్తన మాత్రమే తనకు మంజూరైన బెయిల్ను రద్దు చేయాలా వద్దా అనే విషయాన్ని నిర్ణయించటానికి ఉపయోగపడుతుంది.

25. క్రిమినల్ పిటీషన్కు మద్దతుగా దాఖలు చేసిన అఫిడవిట్లో పేర్కొన్న వాస్తవాలు, ప్రాసిక్యూషన్ కు A-1 మరియు అతని సహచరుల ప్రభావం కారణంగా సాక్షులు మేకిస్ట్రేట్ ముందు వాంగ్మూలాలు ఇవ్వడానికి నిరాకరించారని మాత్రమే అనుమానం కలిగిందని చూపిస్తుంది. కొంతమంది సాక్షులు A -1 ప్రభావం వల్ల పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసి, కోర్టులో ఫిర్యాదు చేసి, విచారణ కోసం పోలీసులకు పంపించటం. కేవలం అనుమానం ఊహలు మరియు ఊహజనిత భయంతో, నిందితులకు మంజూరు చేయబడిన బెయిల్ రద్దు చేయబడదు. అందువల్ల, A-1 వాస్తవానికి దర్యాప్తులో జోక్యం చేసుకుంటున్నారని సాక్షులను బెదిరిస్తున్నారని, ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేస్తున్నారని ప్రాథమికంగా నిర్ధారించే ఆధారాలుంటే తప్ప A-1కి మంజూరు చేయబడిన డిఫాల్ట్ బెయిల్ రద్దు చేయబడదు.

26. సిబిఐ ఇప్పటికే IV అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, కడప లో Crl.M.P. No.791 ఆఫ్ 2021 లో A-1 యొక్క బెయిల్ను ఇదే కారణాలపై రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేసిందని కూడా ఇక్కడ గమనించాల్సిన విషయం. దానిపై 30.11.2021 నాటి ఉత్తర్వు ప్రకారం ఈ పిటిషన్ కొట్టివేయబడింది. సిబిఐ చెప్పిన ఉత్తర్వును సవాల్ చేయలేదు మరియు అది ఫైనల్ అయింది. ఇప్పుడు మళ్ళీ అదే ఆరోపణల ఆధారంగా ఒక అదనపు కారణం, అంటే అప్రూవర్ గా మారిన వ్యక్తి ప్రకటనతో ప్రస్తుత క్రిమినల్ పిటిషన్ దాఖలు చేయబడింది. అందువల్ల, ఈ క్రిమినల్ పిటిషన్లో కూడా A-1 సాక్షులను ప్రభావితం చేయడం ద్వారా దర్యాప్తు ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నాడని లేదా ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నాడని నిర్ధారించడంలో ప్రాసిక్యూషన్ విఫలమవడంతో A-1 కి మంజూరు చేసిన డిఫాల్ట్ బెయిల్ రద్దు చేయబడదు. మైకాల ధర్మరాజం వర్సెస్ స్టేట్ ఆఫ్ తెలంగాణ కేసులో అపెక్స్ కోర్ట్ బెయిల్ తిరస్కరణను మరియు బెయిల్ రద్దు అనేది కఠినమైన ఉత్తర్వు ఎందుకంటే ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తుంది కాబట్టి, దానిని

తేలికగా ఆశ్రయించకూడదు అని చెప్పబడింది. పైన పేర్కొన్న తీర్పులో పేర్కొన్న నిష్పత్తి కేసు యొక్క ప్రస్తుత వాస్తవాలకు పూర్తిగా వర్తిస్తుంది. (2020) 2 SCC 743.

27. స్టేట్ వర్సెస్ అమరమణి త్రిపాఠి కేసులో అపెక్స్ కోర్టు తీర్పుపై సిబిఐ తరపు గౌరవ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆధారపడ్డారు. ఈ కేసు యొక్క ప్రస్తుత వాస్తవాలకు అది వర్తించదు. ఆ కేసు తీర్పులోని పేరా. 20 మరియు 21 లో చూపినట్లు ప్రాసిక్యూషన్ సేకరించిన సాక్ష్యాలు, దర్యాప్తులో జోక్యం చేసుకోవడానికి మరియు దర్యాప్తును పక్కదారి పట్టించడానికి మరియు బెదిరింపులకు పాల్పడే ప్రయత్నాలు ఉన్నాయని ప్రాసిక్యూషన్ వెల్లడించింది. అందువల్ల, కేసు యొక్క పేర్కొనా వాస్తవాలు మరియు పరిస్థితులలో, అందులోని నిందితులు దర్యాప్తులో జోక్యం చేసుకుంటున్నారని మరియు సాక్షులను బెదిరిస్తున్నారనే వాస్తవాన్ని రుజువు చేయబడినందున, నిందితులకు మంజూరు చేసిన బెయిల్ రద్దు చేయబడుతుందని కోర్టు పేర్కొంది. ఇప్పటికే గమనించినట్లుగా, ఈ కేసులో, A-1 విచారణలో జోక్యం చేసుకుంటోందని లేదా సాక్షులను బెదిరిస్తున్నారని ప్రాసిక్యూషన్ వాదన్ రుజువు చేయడానికి అనుమానం తప్ప ఎలాంటి ఆధారాలు అందుబాటులో లేవు.

28. చట్టంలో నిర్దేశించిన గడువులోగా విచారణను పూర్తి చేయడంలో ప్రాసిక్యూటింగ్ ఏజెన్సీ విఫలమైన బెయిల్‌ను క్లెయిమ్ చేసే హక్కు నిందితుడికి చట్టబద్ధమైన హక్కు AIR 2005 SC 3490. నిర్ణీత వ్యవధిలోగా దర్యాప్తును పూర్తి చేయడంలో దర్యాప్తు సంస్థ విఫలమైనందున, A-1 కి డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయబడింది. బెయిల్‌ను కోరటానికి A-1 కి ఉన్న అభేద్యమైన హక్కు, సాక్షులపై A-1 ప్రభావం చూపే అవకాశం ఉందన్న అస్పష్టమైన ఆరోపణలపై పేర్కొన్న బెయిల్‌ను రద్దు చేయడం ద్వారా తగ్గించబడదు. ఏ విధంగానైనా, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం హామీ ఇవ్వబడిన వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన పౌరుడి హక్కును బెయిల్ పొందే హక్కును తాకుతుంది. నిర్ణీత వ్యవధిలోగా దర్యాప్తును పూర్తి చేయడంలో దర్యాప్తు సంస్థ డిఫాల్ట్ చేసిన కారణంగా అతను బెయిల్ కు అర్హుడని మరియు తదనుగుణంగా, అతను బెయిల్‌పై రిలీజు చేయబడినప్పుడు, అస్పష్టమైన ఆరోపణలపై ఇచ్చిన బెయిల్‌ను తరువాత రద్దు చేయలేము ఎందుకంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన అతని హక్కు.

29. అందువల్ల, అతని బెయిల్‌ను రద్దు చేయడానికి A-1 దర్యాప్తు ప్రక్రియలో జోక్యం చేసుకోవడం లేదా సాక్షులను ప్రభావితం చేయడం లేదా ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను తారుమారు చేయడం వంటి ఏదైనా ఆమోదయోగ్యమైన మరియు ప్రామాణీకరించబడిన అంశాలతో నిర్ధారించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైంది.

30. అయితే, ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన మెటీరియల్, నేరంలో నిందితులు కాకుండా ఇతర వ్యక్తులు సంప్రదిస్తున్నారని ప్రాథమికంగా తెలుస్తుంది. అయినప్పటికీ అప్రూవర్ గా మారిన A-4 స్టేట్మెంట్ ప్రకారం వాస్తవం ఏమిటంటే కొందరు A-4 ని దర్యాప్తు సంస్థకు సహకరించకూడదని ప్రభావితం చేసే ప్రయత్నం జరుగుతుంది. A-4 యొక్క ప్రకటన కూడా కొంతమంది వ్యక్తుల నుండి అతని ప్రాణాలకు కూడా ముప్పు ఉందని చూపిస్తుంది. అందువల్ల, అప్రూవర్ గా మారిన A-4 జీవితానికి రక్షణ కల్పించడానికి మరియు ఈ కేసులో న్యాయమైన విచారణ మరియు విచారన జరిగేలా ఇతర సాక్షులకు రక్షణ కల్పించడానికి దర్యాప్తు సంస్థ తగిన చర్యలు తీసుకోవాలి.

31. కాబట్టి, A-1 కి మంజూరైన బెయిల్‌ను రద్దు చేయడానికి క్రిమినల్ పిటీషన్‌కు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవు కాబట్టి, క్రిమినల్ పిటిషన్ ను కొట్టివెయ్యబడుతుంది.

32. ఫలితంగా, క్రిమినల్ పిటిషన్ కొట్టివెయ్యబడింది.